562) శంకరాభరణం

ప॥ కుటిలా లేటికి కోమలి యెడ నే-।డిటువలె జేయగ నింపౌనా ॥

చ॥ పుప్పొడి చల్లిన బొక్కొటి దేహము।కప్పుర మేటికి గలపేరే।
ఒప్పుగ వేనీళ్ళొల్లని దేహము।నిప్పులు చల్లగ నిలిచీనా ॥

చ॥ వెన్నెల బాయట వేగెటిమేనికి।పన్నీరేటికి బామేలే।
సున్నపు రాతికి జొబ్బిలి నుదకము।నున్నతి జల్లగ నోర్చీనా ॥

చ॥ తిరువేంకటపతి తెప్పలదేలగ।తరుణికి నేటికి దాపములా।
దొరకని దైవముతో మాటలాడగ।పరికెలు వెట్టగ బాడౌనా ॥